ప్రజాశక్తి

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

నామినేషన్ దాఖలుకు భారీ ప్రదర్శనతో వెళ్తున్న జొన్నా శివశంకరరావు.... వాహనంపై నుండి ప్రజలకు అభివాదం (ఇన్‌సెట్)

సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు నామినేషన్

ఎర్రదళంతో భారీ ర్యాలీ - ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రభృతుల పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి ఇండియా బ్లాక్ పార్టీలు బలపర్చిన సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు ఇచ్చారు. డిపాజిట్ రూ.10 వేలను ఆటో యూనియన్ నాయకులు టి.శ్రీరాములు తదితరులు అందించారు. తొలుత నాగేశ్వరరావు కల్యాణ మండపంలో బహిరంగ సభ జరిగింది. అనంతరం అక్కడి నుండి మున్సిపల్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు కళారూపాలు, విప్లవ గేయాలు ఆలపించారు. ఎర్ర బెలూన్లను ఎగరవేశారు. వందలాది మంది ఎర్ర దుస్తులు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా తెనాలి రోడ్డు, మిద్దె సెటర్, సాదు సోడా సెంటర్, గాలిగోపురం మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు, అక్కడ నుండి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీ అగ్రభాగాన అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు, సిపిఐ ▶ 2లో

బహిరంగ సభలో మాట్లాడుతున్న బివి రాఘవులు

పల్నాడు జిల్లా గురజాలలో ర్యాలీగా వెళ్తున్న టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడులో నామినేషన్ దాఖలు చేస్తున్న వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్

జోరుగా అభ్యర్థుల నామినేషన్లు

పెమ్మసాని చంద్రశేఖర్, యరపతినేని శ్రీనివాసరావు, బొల్లా బ్రహ్మనాయుడు, జొన్నా శివశంకరరావు భారీ ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం పెద్దసంఖ్యలోనామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులంతా తమ ప్రాంతాల్లో భారీగా ర్యాలీలు నిర్వహించారు. రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. గుంటూరు జిల్లాలో 37 నామినేషన్ల దాఖలు చేయగా పల్నాడుజిల్లాలో 38నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్లు దాఖలుకు ఈనెల 25న చివరితేదీ కావడంతో ఇప్పటి వరకు ప్రధానపార్టీల అభ్యర్థులు ఎక్కువ మంది నామినేషన్లు సమర్పించారు. అభ్యర్థులంతా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పట్టణాల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గింది.

ఇండియా బ్లాక్ తరుపున మంగళగిరి నుంచి సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకర్‌రావు, గుంటూరు తూర్పు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మస్తాన్‌వలి నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి వై.రామచంద్రారెడ్డి (మాచర్ల), జక్కా రవీంద్రనాథ్ (పొన్నూరు), పమిడినాగేశ్వరరావు (పెదకూరపాడు) నామినేషన్లు సమర్పించారు. గుంటూరు లోక్‌సభ టిడిపి అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్ తన కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. టిడిపి నుంచి పల్నాడు జిల్లా గురజాలలో యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి వచ్చినామినేషన్లు వేశారు. యరపతినేని ర్యాలీకి భారీగా ప్రజలు తరలి వచ్చారు. సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు పశ్చిమలో గల్లా మాధవి, నశీర్ అహ్మద్, ప్రత్తిపాడులో బి.రామాంజనేయులు భారీ ప్రదర్శనలతో తరలి వచ్చారు.

వైసిపి అభ్యర్థులుగా బలసాని కిరణ్‌కుమార్ (ప్రత్తిపాడు), మేకతోటి సుచరిత (తాడికొండ), అంబటి మురళీకృష్ణ (పొన్నూరు), కావటి మనోహర్ నాయుడు (చిలకలూరిపేట), బొల్లా బ్రహ్మనాయుడు (వినుకొండ), పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (మాచర్ల), నంబూరు శంకరరావు (పెదకూరపాడు) తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. తెనాలి నుంచి ముస్లిం లీగ్ అభ్యర్థిగా పఠాన్ గఫార్ ఖాన్, పెదకూరపాడు ఇండియన్ ముస్లిం లీగ్ నుంచి షేక్ యూనస్, బిఎస్‌పి తరుపున సంగం శ్రీకాంత్‌రెడ్డి (నరసరావుపేట), నల్లపు కోటేశ్వరరావు (చిలకలూరిపేట) తదితరులు నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు. నర్సరావుపేటనుంచి జి.రమేష్‌కుమార్ (జాతీయ జనసేన పార్టీ), టి.నాగరాజు (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), పి.సాంబశివరావు (నవరంగ్ కాంగ్రెస్) నామినేషన్లు వేయగా పల్నాడు జిల్లాలో 9 మంది ఇండిపెండెంట్‌లు నామినేషన్ దాఖలు చేశారు. బుధ, గురువారాల్లో నామినేషన్లు ఎక్కువగా దాఖలు చేసే అవకాశం ఉంది.

పదిలో 88.14 శాతం ఉత్తీర్ణత

పల్నాడు జిల్లాలో 86.67 శాతం - రెండు జిల్లాల్లో పెరిగిన ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో గుంటూరు జిల్లా 88.14 శాతం ఉత్తీర్ణతతో 16వ స్థానంలో నిలిచింది. పల్నాడు జిల్లా 86.67 శాతం ఉత్తీర్ణతతో 18వ స్థానంలో నిలిచింది. కాగా గత సంవత్సరం కంటే రెండు జిల్లాల్లో ఉత్తీర్ణతా శాతం పెరిగింది. గుంటూరు జిల్లా గతేడాది 77.40 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈసారి దాదాపు 11 శాతం ఉత్తీర్ణత పెరిగింది. పల్నాడు జిల్లా గతేడాది 69.47 శాతం కాగా ఈ ఏడాది 17.2 శాతం ఉత్తీర్ణత పెరిగింది. మార్చి 18 నుండి 30వ తేదీ వరకూ టెన్త్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు గుంటూరు జిల్లాలో 27,178 మంది పరీక్ష రాయగా, 23,955 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో బాలురు 14,223 మందికిగాను 12,297 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 12,955 మందికిగాను 11,658 మంది ఉత్తీర్ణులు అయ్యారు. బాలురు 86.44 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 89.98 శాతం ఉత్తీర్ణులయ్యారు. గుంటూరు జిల్లాలో ప్రథమ శ్రేణిలో 19,689 మంది, ద్వితీయ శ్రేణిలో 3031 మంది, తృతీయశ్రేణిలో 1235 మంది ఉత్తీర్ణులయ్యారు. మే 24 నుండి జూన్ 3వ తేదీ వరకూ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. అడ్వాన్స్ ▶ 2లో

పిల్లల ఈత.. తల్లిదండ్రులకు గుండెకోత...

- అవగాహన లేమితో సరదా కోసం కాల్వలకు
- మృతువాత పడుతున్న విద్యార్థులు, యువకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు ఇంటికి పరిమితం కాకుండా స్నేహితులతో కలిసి ఆటలాడుకోవడం సహజమే. కొంతమంది చిన్నారులు, విద్యార్థులు ఎండను తట్టుకోలేక అవగాహన లోపంతో వాగులు, కాల్వలు, బావులు, చెరువులు నీటి కుంటల వైపు వెళ న్నారు. వాటి లోతు తెలియక, ఈత రాక నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మత్యువాత పడుతున్నారు.

నిపుణుల మాట...

ఈత వేయాలని సరదా ఉన్న చిన్నారులు నీటి కొలనుల వద్ద నిపుణుల పర్యవేక్షణలో ఈత నేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈత మంచి శారీరక వ్యాయామమని పల్లె, పట్టణం తేడా లేకుండా వేసవిలో చాలా మంది ఉక్కపోత నుంచి ఉపశమనం పొందడానికి అందుబాటులో ఉన్న నీటి వనరుల్లో ఈతకు వెళతారు. కానీ సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో పలువురు నీటమునిగి చనిపోతున్నారు. ప్రధానంగా వేసవిలో ఈ ప్రమాదాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల బారి నుంచి తప్పించుకోవచ్చు. ఈత కొలనులో నిపుణుల పర్యవేక్షణలో ఈత నేర్చుకునేలాచిన్నారులను ప్రోత్సహించడం ద్వారా ప్రాణ నష్టాలను నివారించొచ్చు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో సత్తెనపల్లి రోడ్డులో గల జిల్లా క్రీడా ప్రాంగణంలో, పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో ఈత కొలనులున్నాయి. ప్రస్తుతం జిల్లా క్రీడా ప్రాంగణంలో కొలను మరమ్మతులు చేపట్టాల్సి ఉండగా ఎస్.ఎస్.ఎన్ కళాశాలలో ఉన్న ఎస్.ఎస్.ఎన్ ఈత కొలనులో ఎంతో మంది చిన్నారులు ఈత నేర్చుకునేందుకు వస్తున్నారు. నరసరావుపేట పట్టణంతో పాటు పల్నాడు, విజయవాడ, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు చెందిన ఎంతో తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఈత నేర్పిస్తున్నారు.

మున్సిపాలిటీలో ఈత కొలను ఏర్పాటు అవసరం..

జిల్లాలో ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ఈత కొలను నిర్మించి నిపుణుల సమక్షంలో ఈత నేర్పే విధానంలో ▶ 2లో

'యూనిక్ కాన్సెప్ట్' విద్యార్థులకు
మండలంలో ప్రథమ,ద్వితీయ స్థానాలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

నల్లబోతు లిఖిత గాయత్రి

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని యూనిట్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు టౌన్ ఫస్ట్ సెకండ్ స్థానాలలో నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ శాఖమూరి సుజాత తెలిపారు. 600 మార్కు లకు గాను 591మార్కులు సాధించిన నల్లబోతు లిఖిత గాయత్రి(591/600) సత్తెనపల్లి మండ లంలో మొదటి స్థానాన్ని, 588 మార్కులు సాధించిన నలగొర్ల హర్షిత (588/ 600) రెండో స్థానంలో నిలిచారని తెలిపారు. 581 మార్కులు సాధించిన మెరుగు దివ్య తులసి పాఠశాల మూడ వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 50 మంది విద్యా ర్థులకు గాను ఆరుగురు విద్యార్థులు 570 పైన,9 మంది విద్యార్థులు 550 మార్కుల పైన 19 మంది విద్యా ర్థులు 500 మార్కుల పైన విజ యం సాధించి నట్లు చెప్పారు. 47/50 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 92 శాతం ఉత్తీర్ణత శాతం పొందినట్లు తెలి పారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను, సత్తెన పల్లి టౌన్ ,పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని లిఖిత గాయ త్రిని, ఉపాధ్యాయులను పాఠశాల కర స్పాం డెంట్, ప్రధానో పాధ్యాయులు గంజి ప్రసాద్ అభినందిం చారు.

నల్లగొర్ల హర్షిత

మెరుగు దివ్య తులసి

టిడిపి కార్యకర్తలకు కన్నా పరామర్శ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్తలను ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెన పల్లి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సోమవారం పరామర్శించారు. కన్నా లక్ష్మీ నారాయణ నామినేషన్ సంద ర్భంగా మండలంలోని పెద్దమక్కెనకు చెందిన టిడిపి కార్య కర్తలు గ్రామం పక్కనున్న పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ కొట్టిం చుకునే సందర్భంలో వైసిపి అభ్యర్థి నంబూరు శంకరరావు అనుచరులైన వారు కావాలనే వాగ్వాదం పెట్టుకుని టిడిపి కార్యకర్తలపై కర్రలు, రాళ్లతో దాడి చేశారని బాధితులు చెబుతున్నారు. వీరిని పరా మర్శిం చిన లక్ష్మీనారాయణ అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలకు డిమాండ్ చేశారు.

పదిలో 88.14 శాతం ఉత్తీర్ణత

(మొదటి పేజీ తరువాయి)

సప్లిమెంటరీ పరీక్షలకు ఎలాంటి రుసుము లేకుండా ఏప్రిల్ 23 నుండి 30వ తేదీ వరకూ, రూ.50ల రుసుముతో మే 1 నుండి 23వ తేదీ వరకూ చెల్లించాల్సి ఉంటుంది.

జిల్లా ప్రథమ స్థానం ఎం.శ్రీనిధి

గుంటూరు, గోరంట్లలోని నవీన విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థి ఎం.శ్రీనిధి 596 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవగా తెనాలిలోని డాక్టర్ కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థి పాటిబండ్ల ప్రభాకర్ 596, గుంటూరు భాష్యం విద్యార్థి కోటా సాయి భవన్ 596 మార్కులతో జిల్లాలో అత్యుత్తమ మార్కులు సాధించారు.

13 పాఠశాలలు నూరుశాతం

గుంటూరు జిల్లాలో 13 ప్రభుత్వ పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. ఫిరంగిపురం సెయింట్ ఆన్స్ గరల్స్ హైస్కూల్, కాకుమాను ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, మున్నంగి, కొర్నెపాడు, అన్నపర్రు, గోగులమూడి, బోడిపాలెం, వంగిపురం, పులుసూరు, అబ్బినేనిగుంటపాలెం, గొర్రిజవోలుగుంటపాలెం జెడ్పీ హైస్కూళ్లు, చిన్నలింగాయపాలెం ఎస్ఎఎన్ జెడ్పీ హైస్కూల్, తాడేపల్లి రామకృష్ణ మిషన్ నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి.

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలతో మాట్లాడుతున్న పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఓటు హక్కును ప్రశాంత వాతా వర ణంలో స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేశామని పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ అన్నారు. అమ రావతి మండలంలోని లింగాపురం, ఎనిక పాడు,ఉంగుటూరు,నరుకుల్లాడు, ధరణి కోట, దిడుగు తదితర గ్రామాల్లో ఎస్పీ పర్యటించారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ భద్రతా ఏర్పాట్లు గురించి పోలీసు అధి కారులకు సూచించారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక, అత్య త సమస్యాత్మక, సాధారణ అనే విధంగా విభ జించామని దానికి తగ్గట్టు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు ఎన్నికల నియమావళి గురించి వివరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సత్తెనపల్లి డిఎస్పి గురునాథ బాబు, అమ రావతి ఎస్ఐ బ్రహ్మం, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ తనిఖీ

బొప్పూడి వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

చిలకలూరిపేట మండలంలోని జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు ఎస్పీ రామ చంద్ర రాజు సోమవారం తనిఖీ చేశారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పల్నాడు జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితికి మించిన నగదు రవాణా కార్యకలాపాలు జరుగకుండా నివారించే విధంగా నిరంతరం అప్రమత్తంగా ఉంటూ క్షుణ్ణంగా వాహన తనిఖీలు నిర్వహించాలని చెక్‌పోస్ట్ లోని పోలీస్ సిబ్బందికి సూచించారు. తనిఖీలలో చిలకలూరి పేట రూరల్ సీఐ శ్రీనివాస రెడ్డి , ఎస్ఐలు రవిక్రిష్ణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఎం నాయకులు డి.వెంకటరెడ్డి ఉన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎస్ఎస్ చెంగయ్య, ఇ.అప్పారావు, ఎన్.భావన్నారాయణ, కె.నళినీకాంత్, వై.నేతాజీ, దుగ్గిరాల మండల కార్యదర్శి జె.బాలరాజు, సిపిఐ నాయకులు జె.జాన్‌బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.కృష్ణ, పి.సుభాని, కె.జీవన్ సాగర్, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, నాయకులు వి.దుర్గారావు, పి.కృష్ణ, ఎన్,కిషోర్, జి.సుబ్బారెడ్డి, వివి జవహర్లాల్, పి.బాల కృష్ణ, ఎం.చలపతిరావు, టి.శ్రీరాములు పాల్గొన్నారు.

నిరంకుశ బిజెపిని ఓడించాలి : బివి రాఘవులు

ఈ ఎన్నికల్లో గెలిస్తే శాసనసభలో ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తామని, ఓడితే రోడ్డుపై పోరాటం చేస్తామని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. నామినేషన్ సందర్భంగా చిల్లపల్లి నాగేశ్వరావు కళ్యాణ మండపంలో జరిగిన బహిరంగ సభకు పాశం రామారావు అధ్యక్షత వహించారు. రాఘవులు మాట్లాడుతూ బిజెపి దేశంలో ఉన్న ఏ పార్టీని కూడా ప్రశాంతంగా ఉండనివ్వదని, చీలికలు పేలికలు చేస్తుందని కొన్ని ఉదాహరణలతో విమర్శించారు. బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన మిత్రులుగా ఉంటూ దాన్ని విధానాలన్నింటికీ మద్దతిస్తున్నాయని, అయితే ఈ పార్టీలతో బిజెపికి ఎప్పటికైనా శత్రుత్వం వస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి దానితో జతకట్టిన టిడిపి, జనసేనతోపాటు వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. అమరావతి రాజధానిగా కావాలి అంటే మంగళగిరి నియోజక వర్గంలో సిపిఎం అభ్యర్థికి ఓట్లేసి గెలి పించాలన్నారు. గుంటూరు పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న జంగాల అజయ్ కుమార్‌కు, ఇతర ప్రాంతాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు.

ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఓటడిగే నైతిక హక్కు వైసిపి, టిడిపిలకు లేదన్నారు. 2014కు ముందు గ్యాస్ రేటు రూ.400 ఉంటే దాన్ని రూ.25 పెంచితే మోడీ, బిజెపి నాయకులు రోడ్లపై వచ్చి నిరసనలు తెలిపారని, నేడు గ్యాస్ రూ.వెయ్యి చేశారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు మొత్తం విపరీతంగా పెంచారన్నారు. మోడీ ప్రభుత్వంలో రూ.165 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు.

పి.మధు మాట్లాడుతూ ఎమర్జెన్సీ కన్నా మోడీ ప్రభుత్వం నిర్బంధం పెరిగిపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేసి నిరూపణ కాకముందే జైలుకు పంపించిన ఘనత మోడీకి దక్కిందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న టిడిపి, వైసిపి పార్టీలు ఎదిరించి మాట్లాడలేని స్థితిలో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం మోడీ విధానాలకు మద్దతు తెలియజేస్తూ ఉందని అన్నారు. రైతులకు నష్టం కలిగించే విద్యుత్ మీటర్లను పెట్టారని గుర్తు చేశారు. ఎన్నికల బాండ్లు పెద్ద కుంభకోణం అని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.శామ్యూల్ మాట్లాడుతూ ప్రజలకు అండదండలుగా ఉండే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలని, అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని చెప్పారు. తాడేపల్లి మండలంలో అనేక సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు చేసిన కృషిని మరువలేమన్నారు. అభ్యర్థి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మంగళగిరి కార్పొరేషన్‌లో ఇంటి పన్నులు పెంచారని అన్నారు. ఇండియా బ్లాక్ వేదిక అధికారంలోకి వస్తే ఆస్తి పన్ను తగ్గిస్తామని చెప్పారు. చెత్త పన్ను రద్దు చేస్తామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు, కె.ఉమామహేశ్వరరావు, నాయకులు వై.వెంకటేశ్వరరావు, జెవి రాఘవులు, ఎం.పకీరయ్య, బి.కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు కె.జీవన్‌సాగర్, కె.రాధిక, సిపిఎం నాయకులు పి.మురళీ కృష్ణ, ఎస్.వెంకటరావు, వి.శివనాగరాణి, డి.శ్రీనివాస్ కుమారి, సిపిఎం మండల కార్యదర్శి ఎం.జ్యోతిబసు, కె.శివరామ కృష్ణయ్య, ఎంఎ చిష్టి, పి.నాగేశ్వరరావు, ఎమ్‌డి యూసుఫ్, ఆర్‌వి నరసింహారావు, ఎన్.బాలప్రకాష్, ఎన్.శివాజీ, ఇ.ప్రతాపరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు ఎ.మురళీకష్ణ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని కాపాడుకోవాలి..

రానున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక రాజ్యాన్ని కాపాడుకోవాలంటే ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. నామినేషన్ అనంతరం కళ్యాణ మండపం వద్ద మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన బిజెపితో టిడిపి, వైసిపి చేతులు కలుపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోవడానికి బిజెపి కారణమని అన్నారు. జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ స్థలాల్లో 22 వేల మంది పేదలు ఇళ్లేసుకుని నివాసం ఉంటున్నా వారికి పట్టాలు ఇవ్వడం లేదని, తాను గెలిస్తే పట్టాలు ఇప్పిస్తానని అన్నారు. తాడేపల్లిలో పశువుల ఆసుపత్రి అధ్వానంగా ఉందని దాన్ని వెంటనే నిర్మిస్తామని చెప్పారు. రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరావు మాట్లాడుతూ ఇండియా వేదిక అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవా ల్సిన అవసరం ఉందన్నారు.

జొన్నా టీషర్టులతో కదిలిన యువత

ప్రజాశక్తి-తాడేపల్లి : నామినేషన్‌కు తాడేపల్లి నుంచి జొన్నా శివశంకరరావు ఫొటోలో ముద్రించిన టీ షర్టులతో యువత కదిలింది. తాడేపల్లి, ఉండవల్లి తదితర గ్రామాలకు చెందిన యువకులు టీ షర్టులు ధరించి ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

పిల్లల ఈత.. తల్లిదండ్రులకు గుండెకోత...

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులోకి తెస్తే ఈతకు వెళ్లి మత్యువాత పడుతున్న వారి సంఖ్య తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా ప్రతి మున్సిపాలిటీకి అదనపు ఆదాయం చేకూరుతుంది. అవగాహన, అనుభవం, నైపుణ్యం కలిగిన శిక్షకుడిని నియమిస్తే సరదా ఈత వలన వాటిల్లే అనేక మంది చిన్నారుల మతులకు అడ్డుకట్ట వేసేందుకు అవకాశాలు ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. క్రీడారంగం పరంగా మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు ఉన్నాయి. దీనికి నిదర్శనం జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈత కొలను మూసి వేయడం.

ఇటీవల జరిగిన ఘటనలు....

నరసరావుపేట మండలం ములకలూరుకు చెందిన యువకులు చలమల రాజు (20), గేరా పురుషోత్తం (20), బోరుగడ్డ ఆకాష్ (21)లు నాదెండ్ల మండలం తుర్లపాడు మేజర్‌లో ఆదివారం ఈతకు దిగి మృతి చెందగా అదేరోజు నాదెండ్ల మండలం తూబాడుకు చెందిన చిన్నారులు షేక్ సిద్దిక్ (12), షేక్ అక్తర్ (12) పెదనందిపాడు మేజర్‌లో ఈతకు దిగి మత్యువాత పడ్డారు. గతేడాది అక్టోబర్ 20న నరసరావుపేట మండలం గోనెపూడికి చెందిన చెంచయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమారులు మణికంఠ (11) నవీన్ (9) గ్రామ సమీపంలో ఉన్న ఏడు మంగళంవాగు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు ఇద్దరికి ఈత రాకపోవడంతో నీట మునిగి చనిపోయారు. ఈ మరణాలు అన్ని ఈత సరదా వలన వాటిల్లిన ఘటనలే.

తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

సీనియర్ స్విమ్మింగ్ కోచ్ జి.సురేష్. నరసరావుపేట

పిల్లల్ని చెరువులు వద్దకు వెళ్లకుండా చూడాలి. ప్రమాదకరమైన నీటి నిల్వాలు, చెరువులు, కాల్వల వద్ద సెల్ఫీలకు ప్రయత్నించవద్దు. నైపుణ్యం కలిగిన శిక్షకుడి ఆధ్వర్యంలో ఈత నేర్చుకోవాలి. నేర్చుకునేవారు తప్పనిసరిగా ఎయిర్ ట్యూబ్ తీసుకెళ్లాలి. నీటిలోకి దిగుతున్నప్పుడు ఎయిర్ ట్యూబ్ పనితీరును సరిచూసుకోవాలి. మత్తు పదార్థాలు, మద్యం తాగి వెళ్లరాదు. నీటిలో అనవసర సాహసాలకు దూరంగా ఉండాలి. చెరువులు, కాలువలు, క్వారీ గుంతల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు శిక్షకుడి పర్యవేక్షణలోనే సురక్షితం. ఈత నేర్చుకోవడానికి అత్యంత సురక్షి తమైనది నీటికొలను (స్విమ్మింగ్ పూల్) శిక్షకుడితో పాటు సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.

బాలబాలికలకు ఐదేళ్లు నిండితే ఈత నేర్పించవచ్చు. ఈత కొలను లేని ప్రాంతాల్లో శిక్షకుడి పర్యవేక్షణలోనే ఈత నేర్చుకోవడానికి వెళ్లాలి. చెరువుల లోతు అంచనా వేయలేం. ముఖ్యంగా స్నేహితులతో కలిసి వెళ్లేటప్పుడు అందులో ఎవరికి ఈత వచ్చో ముందే తెలుసుకోవాలి.

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL, SENIOR CIVIL JUDGE:: BAPATLA.
I.P.No.4/2024.

Between:-
Kanikicharla Naveen Venkatesh.
.....Petitioner.
and
1. Uppala Subba Rao,
2. Bodi Ramana,
3. Neelisetty Satyanarayana,
4. Kollapudi Kishore,
5. Yakkati Ankamma Rayudu,
6. Javvaji Jayakumar,
7. Tadisetty Krishna Murthy,
8. Ravuri Gangadhar,
9. Kollipara Mohith,
10. Pothuri Siva,
11. Tadikonda Sudheer Kumar,
12. Parepalli Hareesh Kumar,
13. Ravi Somulu Sandheep.
...Respondents.

To
Respondents i.e.

1. Uppala Subba Rao, S/o. Nageswara Rao, Hindu, aged about 70 years, R/o. Door No.282, Sai Baba Temple Opposite Road, Old Ponnur, Ponnur Town, Guntur District, Cell :9296358955.
2. Bodi Ramana, S/o.not known, Hindu, aged about 52 years, Business, R/o. Door No.159, 1st Lane, Gajulapalem, Near H.T. Convent, Ponnur Town, Guntur District., Cell: 8794390032.
3. Neelisetty satyanarayana, S/o.late Guravaiah, Hindu, aged about 70 years, Business, R/o. Door No.24-8-11A, Brahmin street, 1st Lane, Ponnur Town, Guntur District., Cell: 9160855309.
4. Kollapudi Kishore, S/o. Chenchainh, Hindu, aged about 62 years, Govt. Employee, R/ o. Door No.151, Brahmin Street, Ponnur Town, Guntur District, Cell: 9441077795.
5. Yakkati Ankamma Rayudu, S/o. Chandraiah, Hindu, aged about 75 years, Business,
R/o. Kattempudi Village, Ponnur mandal, Guntur District.
6. Javvaji Jayakumar, S/o. late Venkata Subba Rao, Hindu, aged about 44 years, Business, R/o.J.V.R. Pharmacy, Island Centre, Nidubrolu, Ponnur Town, Guntur District, Cell: 9849086531.
7. Tadisetty Krishna Murthy, S/o. Srinivasa Rao, Hindu, aged about 40 years, Business, R/o. Jupudi Village, Ponnur Mandal, Guntur District, Cell: 9573845619.
8. Ravuri Gangadhar, S/o. Vasu, Hindu, aged about 21 years, Business, R/o. Sambasiva Nagar Colony, G.B.C. Road, Ponnur Town, Guntur District, Cell: 9491681048.
9. Kolipara Mohith, S/o. Prasad, Hindu, aged about 31 years, Business, R/o. Kasukarru Road, Ponnur Town, Guntur District, Cell: 9948341277.
10. Pothuri Siva, S/o. Subba Rao, Hindu, aged about 42 years, Business, R/o. Brahmin Street, Ponnur Town, Guntur District, Cell: 9246459122.
11. Tadikonda Sudheer Kumar, S/o. late Prasad, Hindu, aged about 50 years, Business, R/o. Door No.220, Brahmin Street, Ponnur Town, Guntur District, Cell: 9848628411.
12. Parepalli Hareesh Kumar, S/o. Dakshina Murthy, Hindu, aged about 37 years, Business, R/o. Door No.1-2-20, Bhavanagar Colony, Ponnur Town, Guntur District, Cell: 8555090285.
13. Ravi Somulu Sandheep, S/o. Bala Subrahmanyam, Hindu, aged about 28 years, Business, R/o. Door No.25-12-33, 4th Lane, Telagapalem, Ponnur Town, Guntur District, Cell: 9346411195.

The above numbered I.P. was filed by the Petitioner to declare him as Insolvent before the above Hon%µ%ble Court. The Hon%µ%ble Court ordered to publish the General Notice in News Paper i.e. Praja Sakthi that if any person have any objection with regard to the above I.P. they may attend before the Hon'ble Court in person or through an Advocate on 26.04.2024 at 10.30 AM. Otherwise, the Petition will be decide against you indirectly.
Adjournment Date: 26.04.2024.
With the orders of the Hon'ble Court.
Bonigala Ankamma Rao,
I. Bala Krishna,
Advocate for Petitioners,
Bapatla, Cell: 9866673301.

మహిళా దారుణ హత్య

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని తుమ్మురకోటలో ఓ వివాహిత మహిళ సోమ వారం వేకువ జామున దారుణ హత్యకు గురైంది. కారంపూడి సిఐ చిన్న మల్లయ్య, రెంటచింతల ఎస్సై కె.వి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తుమ్మురకోటలో విఘ్నేశ్వరుని ఆలయ ప్రతిష్ట తో పాటు బంధువుల ఇంట్లో వివాహ వేడుకలకు కుంకలకుంట్ల భారతి(40), కుమారుడు మధు ప్రశాంత్ కూతురు లక్ష్మీప్రసన్నలతో కలిసి నరసరావుపేట నుంచి వచ్చారు. భర్త ప్రసాదు నరసరావుపేటలోనే ఇతర వేడుకలకు వెళ్లారు. అర్ధరాత్రి ఒంటిగంట వరకు భోజనాలు వడ్డించారు. ఆ తర్వాత తమ బంధువులతో కలిసి కబుర్లు చెప్పుకున్నారు. రెండు గంటల సమయంలో ఆరుబయట మంచంపై నిద్రకు ఉపక్రమించింది. ఆమె పిల్లలు వేరే గదిలో పడుకున్నారు.

తెల్లవారిన తర్వాత వచ్చిన పాలమనిషి, మంచంపై విగతజీవిగా పడి ఉన్న భారతిని గుర్తించింది. అరకకు ఉపయోగించే మేడి కర్రతో ఆమెను తీవ్రంగా కొట్టడంతో, దిండంతా రక్తంతో తడిసిపోయి ఉంది. మృతురాలు సమీపంలో ఉన్న మం చాలపై ఆరుగురు పడుకుని ఉన్నారు. సంఘటన స్థలాన్ని గురజాల డిఎస్పి వల్లపు రాజు పరిశీలించారు. ఘటనా స్థలానికి క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ వెళ్లాయి. బిటెక్ చదివే కుమారుడు మధు ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసు పత్రికి తరలించారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని తుమ్మల చెరువు గ్రామ శివారు ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుమ్మల చెరువు గ్రామనికి చెందిని స్థానికులు గ్రామ శివారు ప్రాంతంలో వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గమనించి సమాచారం అందిం చారని సేకరించిన వివరాల ప్రకారం మృతుడు మాచవరం మండలం మల్లవోలుకి చెందిన గంటెల దాసు (40)గా గుర్తించామని మృతడు ఆది వారం సాయంత్రం తుమ్మలచెరువు పక్కన ఉన్న పెదగార్ల పాడులో ఓ కార్యక్రమానికి వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళాడు. సోమ వారం ఉదయం తుమ్మల చెరువు గ్రామ శివారు ప్రాంతంలో మృతి చెందాడని, మృతుడుకు చెందిన ద్విచక్ర వాహనం కొంచెం దూరంలో పడపోయి ఉందని తెలిపారు.

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని గురజాల ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు చెప్పారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని,పెయింట్ పనులు చేస్తూ జీవనం గడుపుతుంటాడని పోలీసులు తెలిపారు.

గుర్తుతెలియని మృతదేహం

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపర మండల పరిధిలోని కొత్త బొమ్మువానిపాలెం. హనుమాన్ పాలెం గ్రామాల మధ్య రేపల్లె కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని సోమవారం గుర్తించినట్లు ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి తెలిపారు. చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 40 ఏళ్లు ఉంటాయని, పాచి కలర్ ఫుల్ హ్యాండ్ షర్టు నల్ల రంగు ప్యాంటు ధరించినట్లు తెలిపారు. చేతి వేలికి సాయిబాబా రూపు ఉంగరము, ఎరుపు రంగు కాశి దారంతో పాటు ఆరెంజ్ కలర్ మనికట్టు బ్యాండ్ ధరించి ఉన్నట్లు వివరించారు. మృతుడిని పోస్టు మార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు. మృతదేహాన్ని వారి బంధువులు ఎవరైనా గుర్తిస్తే కనుక కొల్లిపర పోలీస్‌స్టేషన్ ,తెనాలి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-దుగ్గిరాల

మండలంలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన వృద్ధురాలు బొందలఅన్నమ్మ (72) ప్రమాదవశాత్తు కాలువలో పడి ఆదివారం మృతి చెందింది. ఆమె మనవడు బొందల రవీంద్రబాబు ఫిర్యాదు మేరకు దుగ్గిరాల ఎఎస్ఐ అబ్దుల్ సత్తార్ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. సోమవారం ఆమె మృతదేహానికి తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం అనం తరం కుటుంబసభ్యులకు అప్పగించారు. బహిర్భూమికి వెళ్లి ఆమె ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తెలంగాణ మద్యం బాటిళ్ళు స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ

మాచవరం మండలంలోని పిల్లుట్లలో తెలంగాణ మద్యం సరఫరా జరుగుతుందని సమాచారం మేరకు ఆ ప్రాంతలో దాడులు నిర్వ హించగా గ్రామానికి చెందిన బడు గుల సైదుల అను వ్యక్తి వద్ద 228 అక్రమ తెలంగాణ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పిడుగురాళ్ళ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ డి.సూర్యనారాయణ సోమ వారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్న తాధికారలు సమాచారం మేరకు సైదులను పట్టుకున్నామని అతని వద్ద నుండి తెలంగాణ మద్యం,ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామని తెలిపారు. ఈ దాడులలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పిడుగురాళ్ళ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం గుండ్లపాడు, కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎల్. శివ శంకర్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. అక్కడ ఎన్నికల నిర్వహణకు వసతి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. పక డ్బందీగా, పటిష్టంగా, సజావుగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాల్సిందిగా సంబంధిత రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్‌కు సూచించారు. ఎస్స్యూర్డ్ మినిమం ఫెసిలిటీస్ ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుండ్ల పాడు, కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో ఇంటింటికి పర్యటించారు. ప్రజలతో మమేకమై ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్‌కు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	95,448
మిర్చి ఎగుమతి	:	93,891
మిర్చి నిల్వ	:	60,589

మిర్చి ధరలు

రూపాయలలో

334	8,000 - 16,500
నెం.5	9,000 - 11,500
273	12,000 - 13,500
341	8,500 - 16,000
4884	11,000 - 13,500
నాన్ ఎసి	
తేజ	8,000 - 20,000
బడిగి	8,000 -16,000
దేవనూరు డీలక్స్	8,000 -13,500
తాలుకాయలు	5,000 - 11,000

పోలీసుల దురుసు ప్రవర్తనపై పాత్రికేయుల ఫిర్యాదు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల రిట ర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణను పాత్రికేయులు సోమవారం కలిశారు. తమ విధి నిర్వహణలో భాగంగా వార్తల సేకరణ కోసం ఆర్వో కార్యాలయానికి వస్తున్న తమపై పోలీసులుదురుసుగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. నామినేషన్ల సందర్భంగా వార్తల సేకరణ కోసం వచ్చే తమను అడ్డుకుని రాజకీయ నాయకులని మాత్రం కార్లలో ఆర్వో కార్యాలయంలోకి అనుమతిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మధ్యాహ్న సమయంలో నామినేషన్ వేసే వ్యక్తుల కార్లను పోలీసులు లోనికి అనుమతించారని జర్నలిస్టులు చెప్పారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు మీడియా ప్రతినిధుల దగ్గర ఉన్నాయన్నారు. ఆర్వో కార్యాలయంలోని సిసి ఫుటేజ్‌ని పరిశీలిస్తే పూర్తి సమాచారం లభిస్తుందని ఆయనకు చెప్పారు. జర్నలిస్టుల సమక్షంలో పట్టణ సిఐకి ఆయన ఫోన్ చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వారి వాహనాలను లోనికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. అందుకు సిఐ సమాధానం ఇస్తూ ఆ విషయం తమ దృష్టికి వచ్చిం దని, ఆధారాలు లభించిన తర్వాత ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారని, జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించ కుండా చూస్తానని మురళీకృష్ణ చెప్పారు.

అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు, తెనాలి
ఓ.యస్. 94/2018 ఇ.పి. 33/2022

బిట్వీన్ :
తిరుమలశెట్టి శ్రీనివాస్ ... డిక్రీహోల్డర్
మరియు
కట్టా సరోజిని మరియు ఇతరులు....
.... జడ్జిమెంట్ డెటార్స్
జెడిఆర్ 2 : కట్టా సందీప్, తండ్రి : మోజెస్, 2-3-4/1, నూర్తి రక్షణ నగర్, బాపట్ల.

పై నెంబరు ఇ.పి.లో 2వ జెడిఆర్ కోర్టువారు పంపిన నోటీసులను బుద్ధిపూర్వకంగా త్రిప్పిపంపుచున్నందున కోర్టువారు వారికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున 2వ జెడిఆర్ ది. 24-4-2024న 10-30 గం.లకు పై కోర్టునందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా ఇ.పి. తీర్మానించబడును.
వాయిదా : 24-4-2024
ఎస్.బి.శివ,
డిహెచ్ఆర్ తరఫు అడ్వకేట్.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, తెనాలి
ఓ.యస్. 3/2019 ఇ.పి. 27/2023

బిట్వీన్ :
అంబటి సోమరాజు ... డిక్రీహోల్డర్
మరియు
జొన్నాదుల విఠల్‌రావు మరియు ఇతరులు....
.... జడ్జిమెంట్ డెటార్స్
జెడిఆర్ 2 : జొన్నాదుల విజయలక్ష్మి, భర్త: విఠల్‌రావు,
జెడిఆర్ 3 : జొన్నాదుల శ్రీనివాస్, తండ్రి: విఠల్‌రావు
జెడిఆర్ 4 : బూదాటి సునీత, భర్త:శ్రీధర్,
17-22-10, ఇస్లాంపేట, తెనాలి...జెడిఆర్స్ 2 టు 4

పై నెంబరు ఇ.పి.లో జెడిఆర్స్ 2 నుండి 4లు కోర్టువారు పంపిన నోటీసులను బుద్ధిపూర్వకంగా త్రిప్పిపంపుచున్నందున కోర్టువారు వారికి పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డరు వేసినారు. కావున 2 టు 4 జెడిఆర్స్ ది. 29-4-2024న 10-30 గం.లకు పై కోర్టునందు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షంగా ఇ.పి. తీర్మానించబడును.
వాయిదా : 29-4-2024
ఎస్.బి.శివ,
డిహెచ్ఆర్ తరఫు అడ్వకేట్.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు : చిలకలూరిపేట
I.A. No. 151/2023 and O.S. No. 81/2023

బిట్వీన్
పటాన్ యాసిన్ .... పిటీషనర్ / వాది
మరియు
ముద్దన సీతారామయ్య తండ్రి : హనుమంతరావు, ఆర్/ఓ : జాలాది రోడ్డు, జగ్గాపురం గ్రామం, యడ్లపాడు మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల పిటీషన్ మరియు దావాలో మీరు రెస్పాండెంట్ మరియు ప్రతివాది అయివున్నావు. శ్రీ కోర్టువారి నుండి మీకు ఎన్ని పర్యాయములు పిటీషన్ మరియు దావా సమన్లు పంపినను మీరు ఉద్దేశ్య పూర్వకంగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ప్రకటన ద్వారా పై కేసు తేది : 29-4-2024వ తేదీన వాయిదా వున్నదని తెలియజేయడమైనది. కావున వాయిదాతేది ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచవలయును. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 29-4-2024
చిలకలూరిపేట.
డి.వి.నాగరాజు,
పిటీషనర్/వాది తరఫు న్యాయవాది,
చిలకలూరిపేట.

ప్రథమ, ద్వితీయ స్థానాల్లో లింగారావుపాలెం జెడ్‌పి విద్యార్థులు

ప్రజాశక్తి - యడ్లపాడు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో లింగారావుపాలెం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. పరీక్షకు 82 మంది హాజరుకాగా 500కుపైగా మార్కులను 12 మంది సాధించారు. సయ్యద్ జావేద్ 580 మార్కులతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలవగా గాండ్ల సుశాంత్ 574 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెచ్‌ఎం కెవి రామిరెడ్డి తెలిపారు. మొత్తంగా 90 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులను పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, సర్పంచ్ మహబూబ్ సుభాని, స్థానికులు అభినందించారు.

పది ఫలితాల్లో జైభారత్ ప్రభంజనం

ప్రజాశక్తి - క్రోసూరు : మండల కేంద్రమైన క్రోసూరు జైభారత్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని స్కూల్ డైరెక్టర్ టి.జైనేంద్రారెడ్డి తెలిపారు. మొత్తం 125 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 118 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులు కాగా 14 మంది 570 పైన మార్కులు సాధించారని, 71 మంది 500పైన మార్కులు సాధించారని అన్నారు. జవ్వాజి మోహన 585 మార్కులు మొదటి స్థానం, పొన్నెకంటి తేజో అహల్య 583 మార్కులతో రెండోస్థానం, జకియా నుల్తానా, అనుముల తిలక్‌రెడ్డి 582 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. గణితంలో 100 కి 100 మార్కులు 15 మంది విద్యార్థులు, 99 మార్కులను 14 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, జైనేంద్రారెడ్డితోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

నారాయణ ఇంగ్లీష్ మీడియం నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - యడ్లపాడు : మండల కేంద్రమైన నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలోల ఉత్తమ ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ చెరుకూరి సృజన తెలిపారు. తమ పాఠశాల నుండి 70 మంది పరీక్షలకు హాజరవ్వగా వారంతా ఉత్తీర్ణులయ్యారన్నారు.

ప్రథమ స్థానం సాధించిన కార్తిక్‌రెడ్డి



ప్రజాశక్తి - నాదెండ్ల : మండలంలోని గణపవరం గ్రామంలోని శ్రీ ఎల్పల్లి భద్రాచలం జెడ్‌పి పాఠశాల విద్యార్థి కార్తీక్‌రెడ్డి పదో తరగతిలో 585 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. కార్తిక్‌రెడ్డికి హెచ్‌ఎంతోపాటు గ్రామస్తులు, అధికారులు అభినందనలు తెలిపారు.

మురికిపూడి ఎస్‌కెఎస్ ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : మండలంలోని మురికిపూడి గ్రామం ఎస్‌కెఎస్ (శ్రీమతి కందిమళ్ల శారదాంబ) జెడ్‌పి పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించారని హెచ్‌ఎం డి.ధనలక్ష్మి తెలిపారు. ఎస్.కె ఇర్ఫాన్ బాషా 543 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, ఎస్.కె సబిహా తబ్స్మ 541 మార్కులతో ద్వితీయ స్థానం, జె.ప్రిన్సీ 535 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారన్నారు. 8 మంది 500కు పైబడి మార్కులు సాధించారన్నారు. మొత్తంగా పరీక్షకు 116 మంది హాజరు కాగా 93 (80 శాతం) మంది ఉత్తీర్ణులైనట్లు వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు పేరెంట్స్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో అదరగొట్టిన ప్రభుత్వ పాఠశాలలు

ప్రజాశక్తి - అచ్చంపేట

రిషిత

పదో తరగతి ఫలితాల్లో అంచ్చంపేట మండలం 87 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ-1 ఎం.నరసింహా రావు, ఎంఇఒ-2 జి.నర సింహారావు తెలిపారు. మండలం నుండి 502 మంది పరీక్షలకు హాజరవ్వగా 439 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో వేల్పూరు జెడ్‌పి పాఠశాల నూరుశాతం (57 మంది), కస్తూర్బా పాఠశాల నూరుశాతం (37) ఉత్తీర్ణత సాధించాయన్నారు. వేల్పూరు పాఠశాల విద్యార్థి సిహెచ్ రత్నవరుణ్ 562 మార్కులు, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని పల్లవి 560 మార్కులు, అచ్చంపేట ఎడ్‌పి పాఠశాల విద్యార్థి జి.నికల సాయికుమార్ 553 మార్కులు సాధించారని వివరించారు. ప్రైవేట్ పాఠశాలల్లో బ్లూ బెల్స్, విద్వాన్ పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. బ్లూ బెల్స్ విద్యార్థిని డి.రిషిత 595 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలవగా విద్వాన్ విద్యార్థి జి.నూతన అభిరామ్ 589 మార్కులతో రెండోస్థానం దక్కించుకున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మండలంతోపాటు నియోజవకర్గ స్థాయిలో రిషిత మొదటి స్థానంలో నిలవగా జిల్లా స్థానిలో రెండోస్థానం, రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచారు. రిషిత తండ్రి బి.గోవిందరాజుకాగా తల్లి శ్రీలక్ష్మీ, గోవిందరాజు గింజుపల్లి తండా ఎంపియుపి పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు.

మరో అవకాశమిస్తే వినుకొండ రూపురేఖలు మారుస్తా

అట్టహాసంగా వైసిపి అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్

ప్రజాశక్తి - వినుకొండ

తనకు ప్రజలు మరోసారి అవకాశమిస్తే వినుకొండ రూపురేఖలు మారుస్తారని వైసిపి ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. నామినేషన్ దాఖలు కోసం సోమవారం ఆయన స్థానిక కారంపూడి రోడ్డులోని బ్రహ్మనాయుడు కళ్యాణ మండపం నుండి భారీ ప్రదర్శనగా వెళ్లారు. ఆర్టీసీ బస్టాండ్, శివయ్య స్తూపం, అరుణ థియేటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్వో సుబ్బారావు బ్రహ్మనాయుడు నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడి యాతో బ్రహ్మనాయుడు మాట్లా డుతూ సిఎం సహకారంతో వినుకొండ నియోజ కవర్గాన్ని 60 శాతం అభివృద్ధి చేశానని, మళ్లీ అవకాశం ఇస్తే నూరుశాతం అభివృద్ధిని పూర్తి చేస్తానని చెప్పారు. తనను ఓడించేందుకు కుట్రలు పన్నుతు న్నారని, పట్టణానికి తాగునీరు అందించే చెరువులో నీళ్లను మాయం చేసేందుకు కొందరు యత్నించారని ఆరోపించారు. నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్‌నూ గెలిపించాలన్నారు.

యాదవుల హత్యలను ప్రశ్నించని అనిల్ కుమార్ యాదవ్

టిడిపి అభ్యర్థి జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

పల్నాడు జిల్లాలో వరసబెట్టి జరుగ్నుతున్న యాదవుల హత్యలపై ప్రశ్నించని అనిల్ కుమార్ యాదవ్ ఇక ఈ ప్రాంతానికి, సొంత సామాజికతరగతికి ఏం చేస్తారని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్యను వైసిపి వారు నడివీధిలో చంపారని, జల్లయ్యను హత్య చేశారని, వీటిపై అనిల్ ఎందుకు స్పందించరని అన్నారు. పట్టణంలోని మార్కాపురం రోడ్ సంతలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి జీవీ ఆంజనేయులు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. కొందరు మేక పిల్లను జీవీ ఆంజనేయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో బీసీలు, మరీ ముఖ్యంగా యాదవులకు రక్షణ లేకుండా పోయిందని, అందుకే బీసీల రక్షణకు ప్రత్యేకచట్టం తీసుకుని రావాలని తాము భావించామని చెప్పారు. ప్రస్తుత ఎమ్మెల్యే వరికపూడిశెల ప్రాజెక్టుకు రూపాయి తేలేదని, ఒక్క పరిశ్రమను తేలేదని అన్నారు. చందాలు ఇవ్వబడవు అని ఇంటి ముందు బోర్డు పెట్టారని ఎద్దేవ చేశారు. తాను అనేక సేవా కార్యక్రమాలు చేశానన్నారు. పల్నాడు ప్రాంతం బాగుపడాలంటే గోదావరి జలాలు రావాలని, వాటిని నకరికల్లు వద్ద సాగర్ కాల్వకు ఎత్తిపోసి రెండు పంటలకు నీరిస్తామని దాచేపల్లి సభలో చంద్రబాబు స్పష్టం చేశారని గుర్తుచేశారు. తాను గెలిస్తే రూ.2-3 కోట్లతో ఎస్‌ఎస్సీ కాలనీలో బీసీ భవన్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారని, ఓటు అనే బెత్తంతో ఆయన వీపు పగలగొట్టి ఇంటికి పంపించాలని అన్నారు. కూటమి అధికారంలోకి వస్తే సంతలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జీవీ ఆంజనేయులును కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అన్న క్యాంటీన్ ద్వారా కాకపోయినా శివశక్తి ఫౌండేషన్ ద్వారా అయినా భోజన వసతి కల్పిస్తారన్నారు. చంద్రబాబు సిఎం అయిన తర్వాత ఆయనతో మాట్లాడి చెక్‌పోస్ట్ సెస్‌ను రద్దు చేసేలా కృషి చేస్తామని మల్లికార్జునరావు చెప్పారు.

ఏపీ మోడల్ స్కూల్‌కు తొలి మూడు స్థానాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కె.వెంకటదీపిక, భవ్యశ్రీ, సిహెచ్. వెంకట అవినాష్

రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపారు. పరీక్షకు హాజరైన 83 మందీ ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ బి.రవినాయక్ తెలిపారు. 600 మార్కులకు గాను 583 మార్కులతో డి.వెంకట దీపిక, 582 మార్కులతో ఎం.భవ్య శ్రీ, 580 మార్కులతో సిహెచ్. వెంకట అవినాష్, 568 మార్కులతో కె.లక్ష్మీ అక్షయ, 566 మార్కులతో జె.గాయత్రి మొదటి ఐదు స్థానాల్లో నిలిచారని, 30 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు, 12 మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు సాధించారని వివరించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను తమ విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులతోపాటు వారికి సహకరించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో పిటిజి విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని పిటిజి (బాలుర) పాఠశాలలో విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారని ప్రిన్సిపల్ జాన్సన్, వైస్ ప్రిన్సిపల్ రోహిణి చెప్పారు. మొత్తం 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 50 మంది (94 శాతం) ఉత్తీర్ణులయ్యారని, రామావత్ రంగస్వామి నాయక్ 521 మార్కులతో ప్రథమ స్థానంలో, రమావత్ సంతోష్ నాయక్ 514 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

పది ఫలితాల్లో గిరిజన ఆశ్రమ బాలికల ప్రతిభ

లావణ్య

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : మాచర్ల మండలం ఎత్తిపోతలలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపారని హెచ్‌ఎం జి.దుర్గాభవాని అన్నారు. పరీక్షలకు మొత్తం 41 మంది హాజరవగా 40 మంది (98) ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఎ.లావణ్య 536 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, డి.సంధ్యా 511 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులను హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్: స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని హెచ్‌ఎం కె.కాంతారావు తెలిపారు. పరీక్షలకు 78 మంది హాజరవగా 76 మంది ఉత్తీర్ణుల య్యారని, నీలం అజయ్ కుమార్ 571 మార్కులు, కాకర్ల జయశ్రీ 561, కారుమూరి క్రిస్టియానా రేవతి 558 మార్కులతో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారన్నారు. సబ్జెక్టు టీచర్ల కొరత ఉండడంతో విద్యా వాలంటీర్లను సమకూర్చిన పూర్వ విద్యార్థి కోలా కృష్ణారెడ్డికి, వెనున్నదన్నుగా నిలిచిన ఇతర పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

నాయుడు వర్షిత, షేక్ తశ్నీం, సి.హెచ్. సాద్వికా ప్రియ

పది ఫలితాల్లో మోడరన్ విద్యా సంస్థల విజయ పరంపర

ప్రజాశక్తి - చిలకలూరిపేట : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు మరొకసారి విజయ పరంపరని కొనసాగించారని చైర్మన్ చేబ్రోలు మహేష్ అన్నారు. పరీక్షకు హాజరైన 89 మంది విద్యార్థులంతా ఉత్తీర్ణులుకాగా 27 మంది 550కి పైగా, 50 మంది 500కి పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. 84 మంది ప్రథమ శ్రేణిలో, ఐదుగురు ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారన్నారు. గణితంలో 10 మంది నూరు మార్కులు, 50 మంది 90కి పైగా మార్కులు, సైన్స్, సోషల్‌లో 41 మంది 90కుపైగా మార్కులు సాధించరన్నారు. నాయుడు వర్షిత 583 మొదటి స్థానంలో నిలవగా షేక్ తస్నీమ్ 580 మార్కులతో రెండో స్థానం, సిహెచ్ సాద్వికప్రియ 577 మార్కులతో మూడో స్థానం పొందారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతోపాటు వారికి సహకరించిన ఉపాధ్యాయులను మహేష్ అభినందించారు. అందరి విజయానికి కృషి చేసిన గ్రీన్‌వ్యాలీ కుమార్, ప్రిన్సిపాల్స్ సురేష్, ఫణికుమార్, హేమకు అభినందనతలు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న మురళీకాంత్ దాసరి

పది ఫలితాల్లో నెహ్రూనికేతన్ ప్రభంజనం

ప్రజాశక్తి-తెనాలి : పది ఫలితాల్లో స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతాకాంత్ వివరాలు తెలిపారు. పాఠశాల నుంచి 79మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 43 మంది 500కు పైగా మార్కులు సాధించారని, నూరు శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. 600 మార్కులకు గాను ఎం.లక్ష్మీనాగవెంకట చైతన్య 594, సిహెచ్ శామ్యూల్ కశ్యప్ 586, ఆర్ ప్రదీప్ 578, సయ్యద్ మున్నా 575, జి సుమేధ, కె.లిఖితశ్రీ 571 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని మరళీకాంత్ దాసరి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను విభిన్న ప్రతిభా వంతులుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇటీవలే స్వర్ణోత్సవాలు జరుపుకున్న విద్యాసంస్థలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారం గొప్పదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ వీరనారాయణరావు

ఉత్తమ ఫలితాలకు వేదికగా వివేక

ప్రజాశక్తి-తెనాలి

పదోతరగతిలో ఉత్తమ ఫలితాలకు వివేక విద్యాసంస్థలు వేదికయ్యాయి. విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు వెల్లడించిన వివరాల ప్రకారం ఎం.రత్నశ్రీ 600 మార్కులకు 592 మార్కులతో అగ్రగామిగా నిలిచిందన్నారు. పి.శివశంకరరెడ్డి, ఎ.చరణ్‌తేజ 590 మార్కులు, పూర్ణ ఐశ్వర్య, వాసవి నాగలక్ష్మి 589, మోహినీ వేదాక్షరి 588, అర్షద్ ఆలీ 584, పవన్‌సాయి 583, లిఖిత 582, జాహ్నవి 580, వి.తేజశ్విని 579, నాగ హరిణ్య 578 మార్కులు సాధించారు. అలాగే మొత్తం 86 మంది విద్యార్థులు 550కుపైగా మార్కులు, 172 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను, ఉపాధ్యాయ బృందాన్ని డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.రామరాజు, జి.వెంకటరత్నం, ప్రిన్సిపల్ రాధాకృష్ణమాచారి, షహనాజ్‌బేగం, ప్రేమ్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న మాధవరావు

మాధవరావుకు నియుక్త ఆచార్య ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

కళ్లం ఇంజినీరింగ్ కాలేజి ఉపాధి కల్పన విభాగాధిపతి డాక్టర్ పి.ఎల్.మాధవరావుకు నియుక్త ఆచార్య ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కింది. భారత్ ఎడ్యుకేషన్ ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానోత్సవంఓల ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నాలజీ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్దా చంద్రశేఖర్ చేతులమీదుగా ఈ అవార్డు బహుకరించారు. ప్రతి సంవత్సరం దేశంలోని వివిధ ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అకడమిక్ రీసెర్చ్, ఉపాధి కల్పన విభాగాలలో విశిష్ట నైపుణ్యం కనబరిచిన అధ్యాపకులకు ఈ అవార్డులు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కళ్లం మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బి.ఎస్.బి.రెడ్డి వివిధ విభాగాధిపతులు డాక్టర్ మాధవరావును అభినందనలు తెలిపారు.

సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నూరుశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి మంగళగిరి

షేక్ సఫినా తెహమీన్

మంగళగిరి పట్టణంలో గల సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 10వ తరగతి ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ కె.వి ఫ్రాన్సిస్ తెలిపారు. పాఠశాలకు చెందిన షేక్ సఫీనా తెహమిన్ 600 మార్కులు గాను 576 మార్కులు సాధించినట్లుగా తెలిపారు.పది పరీక్షలు రాసిన 66 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వారిలో 500లకు పైగా మార్కులు 31 మందికి వచ్చినట్లుగా ఫ్రాన్సిస్ తెలిపారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ చైతన్య

ప్రజాశక్తి - తెనాలి రూరల్

హర్షిణి

ఉత్తమ ఫలితాల సాధనలో శ్రీ చైతన్య విద్యా సంస్థలు అగ్రస్థానంలో ఉంటాయని ఆర్ఐ అప్పాజీ అన్నారు. 2023- 24 విద్యా సంవత్సరానికి వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో తెనాలి శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు హర్షిణి 594, నందిత 593, అనన్య 592, రఫా ఫాతిమా 592, చైతన్య సాయి 590 మార్కులతో విజయ దుందుభి మోగిం చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ మాధురి పద్మవాణి, రాధా, లక్ష్మీపతి, పాఠశాల డీన్లు అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఏజీఎం అంజయ్య పర్యవేక్షించగా అభినందన సభలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేబ్రోలు మండలంలో 73 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - చేబ్రోలు :

ఎం విశాలాక్షి

కె ఈశ్వరి

మండలంలో పదవ తరగతి పరీక్షలలో 73 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. మండలంలో మొత్తం 459 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 335 మంది ఉత్తీర్ణులయ్యారు. 590 మార్కులతో మండలం లో ప్రథమ స్థానంలో ప్రెసిడెన్సి హై స్కూలు విజయం సాధించింది. ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ శేకూరు విద్యార్థిని కె ఈశ్వరి 582, చాణిక్య హై స్కూల్ విద్యార్థిని ఎ సుహాసిని 582, తృతీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ నారాకోడూరు విద్యార్థిని బి చిత్రలేఖ 578 మార్కులు లతో విజయం సాధించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో మార్కులు సాధించిన విద్యార్థులు జడ్పీహెచ్ ఎస్ వేజెండ్ల ఎం విశాలాక్షి 575, కె సి హై స్కూల్ గైరుబోయిన యాసీస్వి శివ సాయి 569, ఎస్ ఎన్ జి హెచ్ ఎస్ నంద్యాల జయ హిమబిందు 562 మార్కులు సాధించ్చారు. 500 మార్కులు పైన మార్కులు సాధించిన పాఠశాలలు జడ్పీహెచ్ఎస్ నారాకోడూరు ఉన్నత పాఠశాలలో 11 మంది విద్యార్థులు విజయం సాధించారు. జడ్పీహెచ్ఎస్ వేజెండ్ల హైస్కూల్లో 11 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఎస్ ఎన్ జి హెచ్ ఎస్ పాఠశాలలో ఇద్దరు 500 పైన సాధించారు. జడ్పీహెచ్ఎస్ శేకూరు స్కూల్లో 57 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 29 మంది విద్యార్థులు విజయం సాధించారు. మండలంలో మొత్తం 7 ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో రెండు ప్రైవేటు పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాల, నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఫలితాల్లో పాఠశాల విద్యార్థుల ఉత్తీర్ణత 96శాతం సాధించిన కొండవీటి కమిటీ ఉన్నత పాఠశాల ఉత్తీర్ణత శాతంలో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.

వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పాకనాటి పూజిత

కె మహా వెంకటలక్ష్మీ

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థినీలు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులయ్యారు. హై స్కూల్ లో మొత్తం 107 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 83 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గ్రామానికి చెందిన హైస్కూల్ విద్యార్థిని పాకనాటి పూజిత 539 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మరొక విద్యార్థిని కె మహా వెంకటలక్ష్మి 517 మార్కులతో ద్వితీయ స్థానం లభించింది. తృతీయ స్థానం ఎం ప్రవల్లిక కు 515 మార్కులు, పి భాగ్యశ్రీ 509, వి నవ్య శ్రీ 502 మార్కులతో బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి సుబ్బారావు మాట్లాడుతూ 2023 -24 సంవత్సరానికిగాను పదవ తరగతి పరీక్షలలో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించిన బాల, బాలికలకు ఆయన అభినందనలు తెలిపారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని పాఠశాల గణితం ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప తెలిపారు.

శ్రీవేద స్కూల్ విద్యార్థిని ఆర్బిబెన్ టౌన్‌ఫస్ట్

ప్రజాశక్తి- పొన్నూరు

పది ఫలితాల్లో శ్రీ వేద స్కూల్ విద్యార్థిని పి.ఆర్బిబెన్ 594 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ గా నిలిచిందని శ్రీ వేద స్కూల్ డైరెక్టర్ అంబటి వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ ఏడుకొండలు తెలిపారు. విజయ స్కూల్‌కి చెందిన అఖిలేశ్వర్ 583, చంద్రశేఖర్ 581, పి శివ నాగమణి 580, రేవంత్ నందన్ 575 మార్కులు సాధించి శ్రీ వేద స్కూల్ కు గర్వకారణంగా నిలిచారని తెలిపారు. 500 మార్కులకు పైగా 35 మంది, 550 మార్కులకు పైగా 18 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 72 మంది టెన్త్ పరీక్షలకు హాజరు కాగా, 71 మంది విద్యార్థి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని చెప్పారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఏడుకొండలు కృతజ్ఞతలు తెలియజేశారు.

అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్

ప్రజాశక్తి మంగళగిరి

ప్రభుదాస్

హిమ నాగలహారి

పది ఫలితాల్లో మంగళగిరి పట్టణంలోని ద్వారకానగర్ల గల ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్ అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా హై స్కూల్ డైరెక్టర్ ఎస్ బాలకష్ణ, ఎస్ చందు ప్రసాద్ తెలిపారు. 30 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. 11 మందికి పైగా 500 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. పి ప్రభుదాసు 574 మార్కులు, పి హేమ నాగ లహరి 568 మార్కులు సాధించినట్లుగా తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల యాజ మాన్యం అభినందించింది.

దేవి శ్రీలక్ష్మిని అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

పదిలో మార్కుల సునామి సృష్టించిన ఆదర్ష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

ప్రజాశక్తి-తెనాలి

పదోతరగతి ఫలితాల్లో స్థానిక చెంచుపేట ఆదర్ష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మార్కుల సునామి సృష్టించారు. పాఠశాల డైరెక్టర్ హరీంద్ర వరుణ్ వెల్లడించిన వివరాల ప్రకారం వి.దేవిశ్రీలక్ష్మి 586 మార్కులు, ఎం.మానసాభాయ్ 584 మార్కులు సాధించారు. అలాగే 27 మంది విద్యార్థులు 500కు పైబడి, మరో 39 మంది విద్యార్థులు 400కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ నియతి, డైరెక్టర్ హరీంద్ర వరుణ్, ప్రిన్సిపల్ ఎం.బ్రహ్మానందం అభినందించారు.

ముప్పంగి ప్రభుత్వ పాఠశాల నూరుశాతం ఉత్తీర్ణత

ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం ఉత్తీర్ణత

576 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం ఎర్రు లక్ష్మీ పూజిత

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలో 2023-24 సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో 382 మంది విద్యార్థులు హాజరుకాగా 363 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95శాతంగా నమోదైనట్లు మండల విద్యాశాఖ అధికారి జి సాల్మన్ రాజు తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు తెలిపారు. మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 296 మంది పరీక్ష హాజరుకాగా వారిలో 275 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మంది విద్యార్థులు పరీక్ష హాజరుకాగా 50 మంది పాసైనట్లు ఆయన తెలిపారు. మండలంలోని అత్తోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎర్రు లక్ష్మీ పూజిత 576 మార్కులతో మండలంలోని ప్రథమ స్థానం సాధించగా మున్నంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కే వివేక్ 575 మార్కులతో ద్వితీయ స్థానం అదే పాఠశాలకు చెందిన శ్రీ చైతన్య 573 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా పరీక్షల్లో పాసైన విద్యార్థులను ఎంఈఓ సాల్మన్ రాజు అభినందించారు.

ప్రైవేటు విద్యాసంస్థల విజయం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఫలితాల్లో మండలంలోని మూడు ప్రైవేటు విద్యాసంస్థలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. దుగ్గిరాల లోని మాంటిసోరి హై స్కూల్, ఈమని గ్రామంలో ఉన్న సెంట్ జోసెఫ్ హై స్కూల్, కంఠం రాజు కొండూరు గ్రామానికి చెందిన కేజీ హై స్కూల్ వంద శాతం ఫలితాలు సాధించాయి. మాంటిసోరి పాఠశాలకు చెందిన విద్యార్థి పి రవిశంకర్ మండల స్థాయిలో అత్యధికంగా 579 మార్కులు సాధించగా దుగ్గిరాల జడ్పి బాలికల హైస్కూల్ కు చెందిన విద్యార్థిని నీలవెల్లి మీనాక్షి 565 మార్కులతో రెండవ స్థానంలో నిలిచినది.

నాగిరెడ్డిపాలెంలో సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న భాష్యం ప్రవీణ్

టిడిపి కార్యాలయానికి నిప్పుపెట్టిన దుండగులు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని నాగిరెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి గుర్తు తెలియని దుండగులు ఆదివారం అర్ధ రాత్రి రెండు గంటల సమయంలో పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడాన్ని ఆ పార్టీ నాయకులు ఖండించారు. టిడిపి కార్యాలయాన్ని తగలబెట్టడాన్ని పిరికిపందల చర్యగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఇటువంటి చర్యలకు పాల్పడారన్నారు. అధికార పక్షానికి ఓటమి కళ్ళ ముందు కని పించడంతో ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈఘటనకు పాల్పడ్డ వారిని పోలీసులు తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్, వెన్న సాంబ శివరెడ్డి సం ఘటనా స్థలానికి వెళ్లారు. ఈ విష యాన్ని ఎస్పీ, డీఎస్పీ దృష్టికి తీసుకు వెళ్తామని,ఎలక్షన్ కమిష నర్‌కి కూడా ఫిర్యాదు చేస్తామని చెప్పారు.

చలివేంద్రాల ఏర్పాటు అవసరం

ప్రజాశక్తి-ఈపూరు

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సిఐ శ్రీనివాసరావు

రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేలా సేవా భావం ఉన్నవారు చలి వేంద్రాల ఏర్పాటు చేయడం హర్షించ దగిన విషయమని ఒంగోలు సిఐ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని భద్రుపాలెంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పౌర హక్కుల సం ఘం జిల్లా సంయుక్త కార్య దర్శి వినుకొండ పేరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ నర్సారెడ్డి, సిపిఐ నాయకులు సూరే బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఘనంగా ధరిత్రి దినోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

ధరిత్రి దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమం జరిగింది. 'లోకల్ టూ గ్లోబల్' లో భాగంగా జర్మనీకి చెందిన టెర్రీ డస్ సౌజన్యంతో, వినుకొండ పర్యావరణ పరిరక్షణ కమిటీకి చెందిన యువత ఆధ్వర్యంలో ధరిత్రి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివయ్యస్తూపం, బస్టాండ్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. 'పుడమితల్లిని కాపాడు కుందాం, మొక్కలు నాటుదాం, నీటిని పొదుపుగా వాడుదాం' వంటి పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం 'హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్'జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వినుకొండ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ కోఆర్డినేటర్ విద్యారావ్, టీచర్స్ ఆశా, కొండలు, షాహీద పాల్గొన్నారు.

మరోమారు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - మాచర్ల

మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మాచర్ల నియోజక వర్గ అసెంబ్లీకి పోటి చేస్తున్న ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఉదయం తహశీల్దార్ కార్యాలయంలోని ఆర్ఓ కార్యాలయానికి నామినేషన్ వేసేందుకు చేరుకున్నారు. రామచంద్రారెడ్డి , భార్య క్రిష్ణవేణి, కుమారుడు, సీనియర్ నాయకులతో కలిసి రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలను అంద జేశారు. అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజక వర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ హయాం లోనే జరిగినట్లు వివరించారు. తమ కూటమి ఇచ్చిన 9 గ్యారెంటీలతో అభివృద్ధి, సంక్షమం వేగవంతంగా జరుగుతాయన్నారు. రామచంద్రారెడ్డి భార్య క్రిష్ణవేణి కూడా మారో మారు కాం గ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేశారు.

పిన్నెల్లి నామినేషన్..

మాచర్ల నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తన స్వగృహం నుండి కుటుంబ సమేతంగా స్వగ్రామం లోని, టౌన్‌లోని పలు దేవా లయాలను సందర్శించారు. అనంతరం ఆర్ఓ కార్యాలయానికి నామినేషన్ వేసేం దుకు చేరుకున్నారు. ఆయన సోదరి జవ్వాజి నాగ మణి, ఎం.శ్రీనివాసశర్మ, మారం వెంకటేశ్వరరావు(లడ్డు), సీనియర్ న్యాయ వాది నాగిరెడ్డిలతో కలిసి రిటర్నింగ్ అధికారి శ్యామ్‌ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలను ఆయన అందజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల కోసం పని చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని వివరించారు. పేదల సంక్షేమం కోసం తమను గెలిపించాలన్నారు. మరో మారు తాము గెలిస్తే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని చెప్పారు.

ఆర్ఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న యరమల రామచంద్రారెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

భారీ ర్యాలీ

జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీలు ఏకమై ఎన్ని కుయుక్తులు పన్నినా ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని అపలేరని, వచ్చేది వైసిపి ప్రభుత్వమని నర్సరావుపేట వైసిపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ అన్నారు. ముఖ్య నాయకులతో కలిసి పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి తన నామినేషన్ పత్రాలను ఆర్ఓ శ్యామ్‌ప్రసాదుకు అందజేశారు. అనంతరం మండాది రహదారిలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి అభిమానుల కోలాహలం మధ్య పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్‌కుమార్ మాట్లాడుతూ రామక్రిష్ణారెడ్డికి మాచర్ల నియోజకవర్గం కంచుకోట అని అన్నారు. అన్ని సమయాలలో మీకు అందుబాటులో ఉండే

ర్యాలీలో మాట్లాడుతున్న రామక్రిష్ణారెడ్డి

పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మరో ముఖ్యఅతిథి బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్య మంత్రిగా ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు.

బిసి సంక్షేమ సంఘం మద్దతు

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం, జన సేన, బిజెపి కూటమి విజయానికి కృషి చేస్తామని ప్రక టించారు ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు. బీసీ, ఎస్సీలపై జరుగుతున్న దాడుల నియంత్రణ, యువత, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతుగా ఉండాలని ఇటీవల గుంటూరు ప్లీనరీ సమావేశంలో నిర్ణయం తీసు కున్నట్లు వెల్లడించారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలనే సంకల్పంతో ఆరోజు ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు. ఈ మేరకు సోమవారం వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జీవీ ఆంజేయులును కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ కూటమికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ బీసీలను ఏకతాటిపైకి తెస్తామన్నారు. వైసిపిలో ఉన్న బీసీ నేతలు సామాజిక న్యాయం కోణంలో తీసుకున్నారే గానీ ఏనాడైనా ఈ రాష్ట్రంలో బలహీనవర్గాలపై దాడులను ఖండించారా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో 160కి పైగా సీట్లను తెలుగు దేశం కూటమి గెలుచుకోపోతుందని జోస్యం చెప్పారు.

ముగ్గురు నామినేషన్లు: రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి - మాచర్ల

మే 13న మాచర్ల అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పోటీ చేసేందుకు సోమవారం ముగ్గురు నుండి నామినేషన్లు అందినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ వైసిపి తరపున పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ తరపున డాక్టరు యరమల రామచంద్రారెడ్డి, యరమల క్రిష్ణవేణిలు నామినేషన్లు వేసిన వారిలో ఉన్నట్లు చెప్పారు.

మాచర్ల ప్రాంత అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - మాచర్ల

మండల పరిధిలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగనే ప్రతి గ్రామానికి సాగు, తాగు నీరు అందించే వరికపూడిశెల ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకుందామని అన్నారు.

ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా అడ్డుకోలేరు

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులగెలుపును ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా అడ్డుకోలేరని దేశం పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి బ్రహ్మారెడ్డి తమ్ముడు శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని జమ్మలమడగకి చెందిన 11వ వార్డు పంచాయితి సభ్యులు కూరాకుల చినమల్లయ్య, అతని బంధు, మిత్రులు, అనుచరులు శ్రీనివాసరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.

మాచర్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బ్రహ్మారెడ్డి భార్య శోభారాణి

ఇంటింటి ప్రచారం

తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి భార్య శోభారాణి, కుమారుడు నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని 19, 20 వార్డులలో సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. కూటమి అధికారంలోకి రాగనే మహిళలు ఆర్‌టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ 1,500 అందిస్తామన్నారు.

'సంక్షేమ వైసిపికి మళ్ళీ పట్టం కట్టాలి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంక్షేమ వైసిపికి మళ్ళీ పట్టం కట్టాలని దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి కుల,మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన వైసిపిని గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి భార్య డాక్టర్ సుస్మిత అన్నారు. నరసరావుపేటలోని రెడ్డి నగర్‌లో సోమవారం డాక్టర్ సుస్మిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. వైసిపిని బలపరచాలని అభ్యర్థించారు.

సత్యసాయి విద్యా విహార్‌లో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మాచర్ల

సోమవారం 10వ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలో ఉచిత విద్యను అందించే సత్యసాయి విద్యా విహార్‌కు చెందిన విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా సత్యసాయి ఎడ్యుకేషన్ సొసైటి అధ్యక్షులు అక్కినేని అనిల్, కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, హెచ్ఎం వై రమాదేవిలు మాట్లాడుతూ తమ స్కూల్ నుండి 24 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హజరైనట్లు తెలిపారు. వారందరు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. ధనకోటి త్రివేణి 573, శివచరణ్ 572 మార్కులు సాధించినట్లు తెలిపారు. 540 మార్కులపైన 9 మంది, 480 నుండి 540 మార్కుల మధ్యలో 10 మంది, 450 మార్కుల పైన 4గురు, 380 మార్కులు పైన ఒక్కరు ఉన్నట్లు వివరించారు. తమ స్కూల్ నందు 10వ తరగతి వరకు పేదలకు ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రసంగిస్తున్న గైనకాలజీ డాక్టర్ హసీనా

బాల్య వివాహాలతో అనర్థం

ప్రజాశక్తి - గురజాల

స్థానిక జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్లో ప్రజాశక్తి పేపర్ ఆధ్వర్యంలో బాల్య వివా హాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన గైన కాలజీ డాక్టర్ హసీనా మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాల్యవి వాహాల సంఖ్య పెరింగిందని, దీనికి ప్రధాన కారణం చదువు లేకపోవడమని చెప్పారు. బాల్య వివాహాల కారణంగా వారిలో శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతింటుందని చెప్పారు. చిన్న వయసులో గర్భం దాలిస్తే తల్లీబిడ్డలకు ఇద్దరికీ ప్రమాదమేనని అన్నారు. పిల్లలు తక్కువ బరు వుతో పుట్టడం, పౌష్టికాహార లోపం, రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయని అన్నారు. అనంతరం డాక్టర్ జఫ్రిన్ మాట్లాడారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7

గుంటూరు జిల్లా

మంగళవారం 23 ఏప్రిల్ 2024

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నామినేషన్ల సందడి

నామినేషన్ వేస్తున్న గల్లా మాధవి

నామినేషన్ వేస్తున్న మస్తాన్‌వలి

నామినేషన్ వేస్తున్న మహ్మద్ నసీర్

ప్రజాశక్తి-గుంటూరు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్.మస్తాన్‌వలి రెండు సెట్లు, ఇండియన్ లీగల్ ముస్లిం పార్టీ అభ్యర్థి షేక్.అల్తాఫ్ హుస్సేన్ 4 సెట్లు నామినేషన్లు వేశారు. ఇండిపెండెంట్లు షేక్ ముంతాజ్ , సయ్యద్ జావేద్, మహ్మద్ రఫీ వారి నామినేషన్ పత్రాలను నియోజికవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరికి అందించారు.గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సోమవారం 6గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ తరపున మహ్మద్ నసీర్ రెండు సెట్లు నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్.మస్తాన్‌వలి రెండు సెట్లు, ఇండియన్ లీగల్ ముస్లిం పార్టీ అభ్యర్థి షేక్.అల్తాఫ్ హుస్సేన్ 4 సెట్లు నామినేషన్లు వేశారు. ఇండిపెండెంట్లు షేక్ ముంతాజ్ , సయ్యద్ జావేద్, మహ్మద్ రఫీ వారి నామినేషన్ పత్రాలను నియోజికవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరికి అందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో టిడిపి నుండి గల్లా మాదవి, ఆంధ్రరాష్ట్రప్రజా సమితి నుండి డాక్టర్ టి.సేవాకుమార్, టిడిపి నుండి గల్లా రామచంద్రరావు, ఇండిపెండెంట్ అభ్యర్థి షేక్.ముంతాజ్, ఇండియన్ లేబర్ పార్టీ అభ్యర్థి రాయపూడి జీవన్‌జ్వెర్సిన్ నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మికి నామినేషన్ పత్రాలు అందచేశారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు :పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి 12 సెట్లు నామినేషన్ సోమవారం దాఖలైనట్లు ఆర్వో శ్రీరాములు తెలిపారు. వైసీపీ తరపున నంబూరు శంకర్రావు రెండు సెట్లు, అతను భార్య వసంతకుమారి రెండు సెట్లు, అతని కుమారుడు కళ్యాణ్ చక్రవర్తి ఒక సెట్టు సమర్పించారు. కాంగ్రెస్ అభ్యర్థి పమిడి నాగేశ్వరరావు మరో రెండు సెట్లను దాఖలు చేశారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ అభ్యర్థిగా షేక్ యూనస్ నాలుగు సెట్ల నామినేషన్ సమర్పించారు. ఇండిపెండెంట్ గా శెట్టి సింగరయ్య నామినేషన్ వేశారు. భారీగా తరలివచ్చిన జనవాహనితో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థిగా నంబూరు శంకరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.

అట్టహాసంగా పెమ్మసాని నామినేషన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు లోక్‌సభకు టిడిపి అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ కు నామినేషన్ పత్రాలు అందచేశారు. భారీ ర్యాలీతో వచ్చి ఆయన నామినేషన్లు అందించారు. ర్యాలీ స్థానిక బృందావన్‌గార్డెన్స్ నుంచి గుజ్జనగుండ్ల మీదుగా కలెక్టరేట్‌కుచేరింది. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ కార్యకర్తలు,నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని దన్యవాదాలు తెలిపారు. ర్యాలీ కారణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బంది పడిన వారికి క్షమాపణలు తెలిపారు. ఇదే స్ఫూర్తి పోలింగ్ రోజున కూడా కొనసాగించాలన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి అమరావతి కి జరిగిన అన్యాయానికి ప్రజలు బదులు చెప్పాలన్నారు. తన గెలుపు ఖాయం అని మెజార్టీపైనే దృష్టి పెట్టామన్నారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకం వమ్ము కాకుండా పని చేస్తానని తెలిపారు. అవినీతి లేని రాజకీయాలు చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర, డేగల ప్రభాకర్, తెనాలి శ్రావణ్‌కుమార్, దూళిపాళ్ల నరేంద్ర, గల్లామాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సోమవారం ఐదుగురు అభ్యర్థులు 8 నామినేషన్లు దాఖలు చేసినట్లుగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి రాజకుమారి తెలిపారు. ఇప్పుడు వరకు మొత్తం 29 నామినేషన్లను 20 మంది వేసినట్లుగా తెలిపారు. వి కిషోర్, ఆర్ కిషోర్ బాబు, ఎస్ వినయ్ కుమార్, సిహెచ్ వెంకటరమేష్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు. షేక్ జలీల్ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరపున రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు అని తెలిపారు. సిపిఎం తరపున జొన్నా శివశంకరరావు, బీసీవై పార్టీ తరపున డి శ్రీనివాసరావు రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లుగా తెలిపారు.

ప్రజాశక్తి - గురజాల : ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా యరపతినేని శ్రీనివాసరావు గురజాల ఆర్డీవో కార్యలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వి.రమణ కాంత్ రెడ్డికి నామినేషన్ పత్రాలను అంద జేశారు. పిడుగురాళ్ళ నుండి యరపతినేని శ్రీనివాస రావు ర్యాలీగా బయలుదేరి దాచేపల్లి మీదుగా ర్యాలీ నిర్వహించకుంటూ నామినేషన్ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట : వైసిపి అభ్యర్థి కావటి మనోహరనాయుడు నామినేషన్ వేశారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై టపాసులు కాల్చారు. బహుజన సమాజ్ పార్టీ తరపున శాసన సభ్యునిగా నల్లపు కోటేశ్వరరావు తదితరులు నామినేషన్ వేశారు.

ప్రజాశక్తి-తెనాలి :సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇరువురు అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. తెనాలి నియోజకవర్గ అభ్యర్థులుగా ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ పార్టీ నుంచి పఠాన్ అమానుల్లా ఖాన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుంచి బాషీద్ షేక్ నామినేషన్లు దాఖలు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి, రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్‌కు నామినేషన్ పత్రాలను సమర్పించారు.



పెమ్మసాని నామినేషన్

కన్నా లక్ష్మీనారాయణ నామినేషన్

మేకతోటి సుచరిత నామినేషన్

ప్రజాశక్తి - తాడికొండ : బహుజన సమాజ్‌వాది పార్టీ అభ్యర్థిగా శంగారపాటి బాబురావు,జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా తెనాలి రమేష్ బాబు,స్వతంత్ర అభ్యర్థిగా కొప్పుల దివ్యవాణి, వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా మేకతోటి సుచరిత తమ నామినేషన్ను దాఖలు చేశారు.

ప్రజాశక్తి - క్రోసూరు: పెదకూరపాడు నియోజకవర్గం నుంచి క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల నుంచి వెలది మంది వైసీపీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు డప్పు వాయిద్యాలతో ఎమ్మెల్యే శంకర రావు తో తరలివెళ్లారు పెదకూరపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నంబూరు శంకరరావు సోమవారం నామినేషన్ దాఖలు చేసారు.

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్ :సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాల్గవ రోజైన సోమవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి. టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేశారు. సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మంత్రి అంబటి రాంబాబు తరుపున ఆయన సతీమణి విజయలక్ష్మి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి అందచేశారు.

వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణంలోని ఆరో వార్డులో వైసిపి పట్టణ అధ్యక్షులు బి.వేణుగోపాలస్వామిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆరో సచివాలయ కన్వీనర్ వేముల లక్ష్మీ రోజా, ముదిగొండ ప్రకాష్. ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ ఉప్పు శీను, వేముల కోటేశ్వరావు, బత్తుల వెంకటేశ్వరరావు, అంజి, కొండ, కురగంటి ఉదయరాజు, ఎలీషా, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అనధికార హోర్డింగ్‌లపై చర్యలు

ప్రజాశక్తి-తాడేపల్లి :మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ప్లానింగ్ సెక్రెటరీలతో తాడేపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటిఎంసి కమిషనర్ వి.నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ప్లానింగ్ సెక్రెటరీలు నియమ నిబంధనల ప్రకారం తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అనధికార నిర్మాణాలను వెంటనే గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని, అనధికార హోర్డింగ్‌లను/ అభ్యంతరకరమైన ఆక్రమణలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి అవసరమైన ఉత్తర్వులు జారి చేసి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. అగ్ని భద్రతా చర్యలు లేని భవనాలను ప్రత్యేక దృష్టి సారించి టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉన్న అనుమతి లేని బోర్డులను జరిమానా విధించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సచివాలయ సిబ్బంది సంబందిత రిజిష్టర్లను, రికార్డులను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డిసి పి.అశోక్ కుమార్, టిపిఓ రమేష్‌బాబు, టిపిఎస్ ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఏలూరి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక రామలింగేశ్వరపేట దేవి చౌక్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది ఏలూరి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ అయిదవ శాఖను కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు ప్రారంభించారు. చీఫ్ మేనేజర్ ఎం వి ఆర్ శేషు కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రమణ్యం, నటరాజ్ జ్యూయలర్స్ అధినేత కొత్తమాసు కుమార్ జ్యోతి ప్రజ్వలన చేశారు. చైర్మన్ వై గురవయ్య బ్యాంకులో డిపాజిట్ల సేకరణ వివరాలు, వాటి వడ్డీ రేట్లు, సీనియర్ సిటిజన్స్ కు అందుబాటులో ఉన్న పథకాలను వివరించారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోట శ్రీనివాసులు, మేనేజర్ (ఆపరేషన్స్) రావి మోహన్, పలువురు వ్యాపారులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

గోల్డ్ హబ్‌గా మంగళగిరి : నారా లోకేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :మంగళగిరి నియోజకవర్గ సమగ్రాభివద్ధికి తనకు ప్రత్యేక విజన్ ఉందని, పరిశ్రమలు రప్పించి యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించి అభివృద్ధికి కేరాఫ్ మంగళగిరిని తయారు చేస్తానని మంగళగిరి అభర్థి నారా లోకేష్ తెలిపారు. నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాజ సమీపంలోని ఏఆర్ హోమ్స్, జాస్మిన్ అపార్ట్ మెంట్ వాసులతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. 25 ఏళ్లుగా మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకష్ణారెడ్డి మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ప్రజల జీవితాల్లో ఎటువంటి మార్పులేదు. మంగళగిరికి ఒక్క పరిశ్రమ తేలేదు, ఒక్క ఇంటిపట్టా ఇవ్వలేదు. గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా సొంత నిధులతో మంగళగిరి ప్రజల కోసం 29 అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ప్రతిపక్షంలో ఉన్నా బీపీవో కంపెనీ తీసుకువచ్చి 150 మందికి ఉద్యోగాలు కల్పించాం. మంగళగిరిని అభివద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నా. మీ అందరి ఆశీస్సులతో రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని, కష్ణా జలాలను శుద్ధిచేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తానని లోకేష్ తెలిపారు. స్వర్ణకారులను ఆదుకునేందుకు వంద ఎకరాల్లో గోల్డ్ హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. దాదాపు 40వేల మందికి ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయన్నారు.

సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థిగా గోపాల్

ప్రజాశక్తి - తెనాలి

సార్వత్రిక ఎన్నికలలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థిగా శావల గోపాల్ ను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాందేవ్ ప్రకటించారు. సోషలిస్ట్ రాజ్య నిర్మాత లెనిన్ జయంతిని స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం గోపాల్ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్ భాస్కరరావు, కె కోటేశ్వరరావు, పి.మధుకర్, సుబ్బయ్య, పాల్గొన్నారు.

వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా దానం వినోద్

ప్రజాశక్తి - తుళ్లూరు : వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండలంలోని మందడం గ్రామానికి చెందిన దానం వినోద్ నియమించ బడ్డారు.వినోద్ విద్యార్థి దశ నుండి వైసిపిలో కీలకంగా పని చేశారు. విద్యార్థి దశలో ఎ సి కళాశాల ప్రెసిడెంట్ గా,వైసిపి విధ్యార్ధి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా,ప్రస్తుతం వైసిపి మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడుగా పని చేస్తున్నారు. నియోజక వర్గ సమన్వయ కర్త మేకతోటి సుచరిత,మరికొందరు పెద్దలు తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పదవి కట్టబెట్టారని వినోద్ చెప్పారు.

రిమాండ్‌కు ఇద్దరి తరలింపు

ప్రజాశక్తి-తాడేపల్లి :ఈ నెల 19వ తేదీ సిఎస్ఆర్ కళ్యాణ మండపం రోడ్ లో వైసిపి ప్రచార సమయంలో వైసిపి కార్యకర్త వెంకటరెడ్డినినీ ద్విచక్ర వాహనంతో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో చికిత్స పొందుతున్న వెంకటరెడ్డి ఈ నెల 20తేదీ మృతిచెందారు. ప్రమాదానికి కారణం ఆయన మహానాడుకు చెందిన ఇద్దరు యువకులను తొలుత ప్రమాద కేసు కింద కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం ఉద్దేశపూర్వకంగానే వాహనంతో ఢికొట్టా రంటూ హత్యాయత్నం కేసుగా మార్పు చేశారు. ఈ కేసులో నిందితులు ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు వారికి రిమాండ్ విధించింది.

హిందూ ఫార్మసీలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో గుంటూరులోని మైల్‌స్టోన్ సంస్థ వారు క్వాలిటీ, అక్రిడిటేషన్ కన్సల్టెంట్ అభ్యర్థుల కోసం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌కు తమ కళాశాలనుంచి 48 మంది బి.ఫార్మసీ విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియచేశారు. సంస్థ హెచ్ఆర్ ప్రతినిధి డాక్టర్ రామాంజనేయులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 13 మంది విద్యార్థులు అర్హత పొందినట్లు తెలియచేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు మైల్‌స్టోన్ యాజమాన్యం వారికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీని వాసరావు, ఓ.ఎస్.డి.డాక్టర్. పి.సీతారామయ్య పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల విజయకేతనం

విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

పది ఫలితాల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. సోమవారం చంద్రమౌళి నగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జి.దీపికాశ్రీ 597, కె.వెంకటసాయిభావన, వై.షరీనా 596, ఎస్. గాయత్రి, కె.లక్ష్మీహంసిని, ఎస్.అశ్రిత, 595 మార్కులు సాధించారన్నారు. 590 ఆపైగా మార్కులను 90 మంది, 580 ఆపైగా 588 మంది, 570 ఆపైగా 1299 మంది, 550 ఆపైగా 2809 మంది, 500 ఆపైగా 5783 మంది సాధించారన్నారు. గణితంలో 1113 మంది 100కు 100 మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందించారు.

శ్రీపూజిత స్కూల్ విద్యార్థుల విజయం

స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కె.సుజన్ 588 మార్కులు, ఎ.విఘ్నేష్ కార్తీక్ 578, డి.శ్రీకృష్ణ కౌశిక్ 577 మార్కులు సాధించారన్నారు. మొత్తం 32 మందికిగాను 19 మంది 500లకుపైగా మార్కులు సాధించారన్నారు.

10 ఫలితాలలో జైన్ హైస్కూల్ విజయభేరి

పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో సంగడిగుంటలోని జైన్‌హైస్కూల్ విజయభేరి మ్రోగించిందని స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్నా అన్నారు. తమ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈఏడాది అత్యధిక మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారన్నారు. ఎస్.కె.రఫీ 586మార్కులతో స్కూల్ మొదటి స్థానంలో నిలిచిందని, 550కి పైగా మార్కులు 13 మంది, 500లకు పైగా 30 మంది సాధించినట్లు చెప్పారు. ఆయా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.స్కూల్ ఆవరణలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు ఉన్నారు.

నవీన విద్యానికేతన్ ప్రభంజనం..

పదో తరగతి ఫలితాల్లో స్థానిక గోరంట్లలోని నవీన విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని పాఠశాల హెచ్‌ఎం ఏరువ నవీన్‌రెడ్డి తెలపిఆరు. ఎం.శ్రీనిధి 596 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. పరీక్షకు హాజరైన 146 మందిలో 142 మంది ప్రథమ శ్రేణిలో ముగ్గురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యారన్నారు. కె.నయనాంజలి 593, ఎ.గాయత్రిదేవి 592, ఎన్.చందన 591, షేక్.మునీర 588, కె.శ్రావణిస్నేహ 585, కె.సాయికావ్య 584, సిహెచ్.కావ్యశ్రీ 583, ఎం.షణ్ముఖషాలిని 583, షేక్.బుష్రామదీహ 582, కె.నాగకావ్య 580, ఎస్.వెంకటనారాయణ 580, ఎం.వెంకటశివనందిని 580 వంటి ఉత్తమ మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ ఏరువ చిన్నపరెడ్డి, కరస్పాండెంట్ ఎం.చిన్నమ్మ అభినందనలు తెలిపారు. (ప్రజాశక్తి- గుంటూరు)

ప్రతిభ చాటిన ప్రజ్ఞ స్కూల్ విద్యార్థులు

స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ తెలిపారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేసుకుని ఉపాధ్యా యులు, విద్యార్థులు మిఠాయిలు తినిపించు కున్నారు. 11 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. ఎస్.జాహ్నవి 583 ఏ.లహరిప్రియ 579, లక్ష్మీనారాయణ శివ మణికంఠ 554 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను నాయుడు చక్రనాగ్, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు తదితరులు అభినందించారు.

కాటూరి పబ్లిక్ స్కూల్ విజయకేతనం

వి.వంశీకృష్ణ

పదో తరగతి పరీక్ష ఫలితాలలో గుంటూరు రూరల్ మండలం, లాల్‌పురంలోని కాటూరి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారని స్కూల్ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థులు వి.వంశీకష్ణ 589 మార్కులు, జై. మౌనిక 587 మార్కులు, ఎస్.ఉమాతేజ 587 మార్కులు సాధించారని, 500పైగా మార్కులు 77 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులకు డైరెక్టర్ అభినందనలు తెలిపారు.

గీతాంజలి హైస్కూల్ విజయ భేరి

పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఏటి అగ్రహారం, రామిరెడ్డి నగర్‌లోని గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు, 18 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని స్కూల్ డైరెక్టర్ షేక్ .హుస్సేన్ తెలిపారు.గణితంలో పి.లక్ష్మణ్ 100కు100 మార్కులు సాధించారని, బి.షణ్ముఖ 569, పి.లక్ష్మణ్ 561, జై.చరణ్‌తేజ్ 557, బి.సాహితి 555, షేక్ ఇంతియాజ్ 550 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను హుస్సేన్, హెడ్ మిస్ షేక్.షాంషాద్‌భాను అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ..

పదో తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్, నగరాలు బ్రాంచ్ విద్యార్థి కొట్ట వాసవి నాగరాఘ శ్రావ్య 595 మార్కులు సాధించిందని సంస్థ ఎజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య తెలిపారు. నవభారత్ బ్రాంచ్ విద్యార్థి కె.భవాని 594, కె.వరుణ్ 593, యం.కౌషికా 592, వై.యశస్వి 592, జి.సాయి మహేష్ అక్షయ్ 591 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను అంజయ్యతోపాటు, ప్రిన్సిపాల్ రాధిక, శివప్రసాద్, కోఆర్డినేటర్ ఏఎస్ఎన్ మూర్తి తదితరులు అభినందించారు.

సుమేధా హైస్కూల్ విజయపరంపర

పి మోహన

స్థానిక ఎన్‌జిఒ కాలనీలోని కాలనీలోని సుమేధా హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయ పరంపర కొనసాగించారని స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. వై.సాయి వాసంతి 589 మార్కులు, మోహన్ ప్రీతి 584 మార్కులు, వై.రాజ్యలక్ష్మి 578 మార్కులు, ఆర్. మనస్వి 560 మార్కులు సాధించారన్నారు. అలాగే 500పైగా 36 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ఆయా విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుమేధ హైస్కూల్ ఛైర్మన్ మున్నంగి మల్లేశ్వరి, హెచ్‌ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వై రాజ్యలక్ష్మీ

వై సత్యవతి

సెయింట్ ఆన్స్ విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి ఫలితాల్లో సెయింట్ ఆన్స విద్యార్థులు విజయదుందుబి మోగించారని ప్రిన్సిపాల్ సిస్టర్ కులందై ట్రీజా తెలిపారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కె.స్నేహ 584, డి ఏంజల్ జోయ్ 583, సిహెచ్ హాసిని 581, వై.భువనతేజ 580, ఎస్.కె.రషీద్ 577, ఎ.భువనశ్రుతి 569, టి.తన్మయ్ 565, డి.దేవకుమారి 562, బి.రుషిక్‌రెడ్డి 562 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రజాశక్తి-గుంటూరు

వంద శాతం ఫలితాలు సాధించిన వంశీ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎ సుకృత హర్షవర్ధిని

పది ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి ఉండవల్లి సెంటర్‌లోని వంశీ హైస్కూల్ సత్తా చాటింది. 589 మార్కులతో ఎ.సుకృత హర్షవర్ధిని మండల టాపర్‌గా నిలిచారని స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ప్రసాద్ తెలిపారు. 42 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ప్రథమ శ్రేణితో ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రిన్సిపల్ టికె పాపిరెడ్డి అభినందనలు తెలిపారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లి

నెమలి కంటి సుధామణి

ఎస్ కె మహీర

కొడాలి దీపిక

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో పెనుమాకలోని వందేమాతరం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. పాఠశాలకు చెందిన ఎస్‌కె మహీర 572 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల ప్రథమ స్థానంలో నిలిచారు. కొడాలి దీపిక 550 మార్కులతో ద్వితీయ స్థానం, నెమలికంటి సుధామణి 543 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. 12 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని హెచ్‌ఎం వి.పూర్ణచంద్రశేఖరరావు తెలిపారు. 170 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 110 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతోపాటు వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు హెచ్‌ఎం అభినందనలు తెలిపారు.

విజేత విజయకేతనం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పెదవడ్లపూడి కి చెందిన విజేత హై స్కూల్ విజయపరంపరను కొనసాగించింది. మండలం లోని అత్యధికంగా 587 మార్కులతో షేక్ నజ్మా, 586 మార్కులతో జంజనం గీతిక నిలిచారని చెప్పారు. పరీక్షలకి మొత్తం 131 మంది హాజరు కాగా 57 మందికి 500కు పైగా మార్పులు సాధించారని చెప్పారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయుల నిరంతర కృషికి ఫలితమే ఈ ఫలితాలు అనీ హై స్కూల్ డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు తెలిపారు.